నారసింహా.. రక్షమాం

ముత్యాల పందిరి వాహనంపై స్వామివారు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. తొలుత మిద్దె సెంటర్‌లోని ప్రవర్తి ఆంజనేయస్వామి దేవస్థానం నుంచి శాశ్వత కైంకర్యపరులు ఉపేంద్ర ఆధ్వర్యంలో ఊరేగింపుగా తరలివచ్చి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా ముత్యాల పందిరి వాహనంపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించారు. తీన్మార్, జానపద డప్పులు, కోలాటం, వేషధారణల నడుమ గ్రామోత్సవం కనులపండువగా సాగింది.

గుంటూరులో నకిలీ ఎండార్స్‌మెంట్ వివాదం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు నగరంలో సర్వే నంబర్లు 504, 505లో భూములకు సంబంధించి నకిలీ ఎండార్స్‌మెంట్ సామాజిక మాధ్యమాల్లో పెట్టడం కలకలం రేగింది. దీనిపై జిల్లా వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ ఆడిటర్ షేక్ ఖాజా మస్తాన్ బుధవారం విచారణ చేసి ఓ ప్రకటన విడుదల చేశారు. గుంటూరు నగరం కాకుమానువారి తోట డోర్ నం.7-2-85లో నివాసం ఉంటున్న చదలవాడ వెంకటదాసు భార్య చదలవాడ సుశీలకు సర్వే నం.504, 505లో 7 ఎకరాల స్థలం పూర్వీకుల నుంచి సంక్రమించినట్లు గుంటూరు తూర్పు మండలం తహసీల్దార్ సుభానీ ఈనెల 13వ తేదీన ఎండార్స్‌మెంట్ జారీ చేసినట్లు సామాజిక మాధ్యమాల్లో పెట్టారన్నారు. సోషల్ మీడియాలో ఆ భూమి ప్రభుత్వ భూమి, పోరంబోకు భూమి కాదని, ఎండోమెంట్సు లేదా ఇతర ప్రభుత్వ శాఖలకు చెందదని పేర్కొనడం అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఆ భూములు 1962 ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో వక్ఫ్ ఆస్తులుగా నోటిఫై చేశారని, రెవెన్యూ రికార్డులు ఐఎఫ్ఆర్, ఆర్ఎస్ఆర్, టైటిల్ డీడ్ నం.980లో నమోదై ఉన్నాయన్నారు. వక్ఫ్ ఆస్తులు ప్రజల విశ్వాసానికి సంబంధించిన పవిత్ర ఆస్తులు. వాటిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నా, ప్రభుత్వ రికార్డులను వక్రీకరించే ప్రయత్నాన్ని సహించబోమని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వ్యవహారంపై విచారణ చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలిని ఖాజా మస్తాన్ కలిసి కోరారు. డీఆర్వో స్పందించి గుంటూరు తూర్పు మండలం తహసీల్దార్ సుభానీని విచారణ చేసి వాస్తవాలను నిర్ధారించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఎండార్స్‌మెంటు జారీ చేయలేదు: ఆ భూములకు సంబంధించి ఎలాంటి ఎండార్స్‌మెంట్ జారీ చేయలేదని గుంటూరు తూర్పు మండలం తహసీల్దార్ సుభానీ తెలిపారు. తన పేరుతో నకిలీ ఎండార్స్‌మెంటు సృష్టించారని, దీనిపై విచారణ చేసి బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

అమరావతిలో సురక్షిత ప్రయాణానికి చర్యలు

సమీక్షలో పాల్గొన్న అధికారులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతి రహదారులపై వాహనదారులు గంటకు 40 కిలోమీటర్ల వేగ పరిమితిని తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా రవాణా కమిషనర్ సీతారామరెడ్డి, ఏపీ సీఆర్డీఏ ఇంజినీర్ ఇన్ చీఫ్ గోపాలకృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. ప్రజలకు సురక్షిత ప్రయాణ వాతావరణం కల్పించటానికి తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై బుధవారం ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ఏపీ సీఆర్డీఏ, ఏడీసీఎల్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, పీజీఎంసీ, పీఎంసీ కన్సల్టెంట్లు, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో వారు సమీక్ష నిర్వహించారు. లారీల్లో నిర్మాణ సామగ్రిని టార్పాలిన్ పట్టలతో కప్పి తరలించాలి. లైసెన్స్ కలిగిన డ్రైవర్లను నియమించుకోవాలని సూచించారు. కూడళ్ల వద్ద 40 కిలోమీటర్ల వేగపరిమితి, హెచ్చరిక బోర్డులు, లేన్ మార్కింగ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాజధాని పనుల్లో భాగంగా తిరిగే వాహనాలకు క్యూఆర్ కోడ్ గుర్తింపు వ్యవస్థ అమలు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

బతుకుదెరువుకొచ్చి.. ఐదుగురికి బతుకునిచ్చి..

జీవన్మృతుడైన చిరువ్యాపారి అవయవదానం

తిరుపంరెడ్డి (పాత చిత్రం)

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: మూడు దశాబ్దాల క్రితం బతుకుదెరువు కోసం సొంతూరు విడిచి విజయవాడకు వచ్చారాయన. శ్రామికుడి నుంచి వ్యాపారిగా ఎదిగిన ఆయన బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై జీవన్మృతుడిగా మారారు. ఆయన అవయవాలు దానం చేయడానికి కుటుంబ సభ్యులు అంగీకరించి మరికొందరి జీవితాల్లో వెలుగు నింపారు. నంద్యాల జిల్లా వెలుగోడు గ్రామానికి చెందిన చంద్ర తిరుపంరెడ్డి(57) ఈనెల 23న అకస్మాత్తుగా తీవ్రమైన బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆయన్ను విజయవాడ ఆస్టర్ రమేష్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆయన ప్రాణాలు నిలపడానికి శతవిధాలా శ్రమించినా ఫలితం లేకపోయింది. ఈనెల 28వ తేదీన 'బ్రెయిన్‌డెడ్' అయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇంటి పెద్ద ఇక లేరనే వార్త వినగానే ఆ కుటుంబం గుండె పగిలేలా రోదించింది. కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నా.. భార్య చంద్రజయలక్ష్మి, కుమారుడు అఖిల్‌కుమార్‌రెడ్డి, కుమార్తె లక్ష్మీసౌజన్యలకు జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానం ప్రాధాన్యం తెలియజేయడంతో అంగీకరించారు. గుంటూరులోని ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌లో వైద్యులు బుధవారం జీవన్మృతుడి నుంచి రెండు కిడ్నీలు, కాలేయం, రెండు కార్నియాలను సేకరించారు. ఒక కిడ్నీని ఆస్టర్ రమేష్ ఆసుపత్రికి, మరొకటి విజయవాడ సన్‌రైజ్ హాస్పిటల్స్‌కు, కాలేయం గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్‌కు, కార్నియాలను ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు కేటాయించారు. బతుకుదెరువు కోసం నగరానికి వచ్చిన ఓ శ్రామికుడు, వ్యాపారవేత్తగా ఎదిగి మరణంలోనూ పలువురి జీవితాల్లో కొత్త వెలుగులు నింపి సమాజంలో చిరంజీవిగా మిగిలిపోయారు. కన్నీటి తీరంలో నిలబడి ఆ కుటుంబం చూపిన మానవత్వానికి స్థానికులు, వైద్య సిబ్బంది అభినందించారు.

రౌడీషీటర్లు.. సమస్యాత్మక వ్యక్తులపై నిఘా

హాజరైన డీఎస్పీలు, సీఐలు

మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్, నేరవిభాగ ఎస్పీ సుప్రజ, ఏఎస్పీ రమణమూర్తి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి తమ పరిధిలోని రౌడీషీటర్లు, సమస్యాత్మక వ్యక్తులపై నిఘా పెట్టాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి సమస్యలు, సున్నితమైన ప్రాంతాలపై పూర్తి సమాచారం సేకరించి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. బుధవారం పోలీసు కార్యాలయంలో అర్ధ సంవత్సర నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ హత్య, అత్యాచారం, దోపిడీ వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడే వారిపై రౌడీషీట్ తెరవాలని స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసుల దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ప్రతి కేసుకు సంబంధించిన డిజిటల్ సాక్ష్యాలను ఈ-సాక్ష్య యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు నాణ్యత పెంచి కోర్టులో శిక్షలుపడేలా చూడాలన్నారు. రాత్రి గస్తీ సిబ్బంది లారీలు, టార్చిలైట్లు, విజిల్‌తో విధులు నిర్వహించాలన్నారు. అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రల పరికరం, స్కానర్ ద్వారా పరిశీలించాలని చెప్పారు. బ్లాక్ స్పాట్‌లు గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. తెనాలి, తుళ్లూరు, నార్తు సబ్ డివిజన్‌లలో పెండింగ్‌లో ఉన్న గంజాయి కేసుల్లో నిందితులను త్వరగా అరెస్టు చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. నేరవిభాగ ఎస్పీ సుప్రజ, ఏఎస్పీ రమణమూర్తి, డీఎస్పీలు హరి శ్రీనివాస్, సీతారాం, బెల్లం శ్రీనివాసరావు, మురళీకృష్ణ, శ్రీనివాసరెడ్డి, పూర్ణచంద్రరావు, సీఐలు ప్రభాకర్‌రావు, నిస్సార్‌బాషా, ధర్మేంద్రబాబు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలు పకడ్బందీగా తయారుచేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్ సాయికాంత్ వర్మ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాల తయారీ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావీయకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితాల తయారీకి సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు రాజేష్‌కుమార్ సింగ్, రోహిత్‌కుమార్, స్వతంత్రకుమార్ మీనా, మల్లికార్జున్‌రెడ్డిలతో కలిసి గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల ఈఆర్వోలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల ఓటర్ల జాబితాలపై నిబంధనలు, అర్హతలు, దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అభ్యంతరాలను పరిష్కరించడం తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలను రూపొందించేటప్పుడు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు దరఖాస్తులను నిబంధనల ప్రకారం నిశితంగా పరిశీలించాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్లుగా నమోదు చేసుకునేవారి అర్హతను ధ్రువపత్రాల ఆధారంగా పరిశీలించి ఎలాంటి సందేహాలకు తావు లేకుండా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్వో ఖాజావలి, జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు, డీపీవో నాగసాయికుమార్, ఈఆర్‌వోలు, జిల్లా ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

చేబ్రోలులో కిడ్నాప్ కలకలం

తామే తీసుకెళ్లామని తెలంగాణ పోలీసులు చెప్పడంతో కథ సుఖాంతం

చేబ్రోలు, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు బలవంతంగా వాహనంలో ఎక్కించుకుని తీసుకువెళ్లిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఏం జరిగిందో ఏమో తెలియక అతని కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. స్థానిక స్టేషన్‌కు పరుగులు పెట్టారు. స్థానికంగా ఇది చర్చకు దారి తీసింది. సాయంత్రానికి కేసు విచారణలో భాగంగా అతడిని తామే తీసుకువెళ్లామని తెలంగాణ పోలీసులు సమాచారం ఇవ్వడంతో కిడ్నాప్ కథ సుఖాంతమైంది. కుటుంబ సభ్యులు ఒకింత ఊపిరి పీల్చుకున్నారు. బాధితుడి కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు కొత్తరెడ్డిపాలెం గ్రామానికి చెందిన జి.వెంకటరెడ్డి ఇంటికి బుధవారం తెల్లవారుజామున సుమారు 4.45 గంటల సమయంలో కొంతమంది వ్యక్తులు జీపులో వచ్చారు. తాము పోలీసులమని చేబ్రోలు స్టేషన్‌కు తీసుకువెళ్తున్నామంటూ ఆయన్ని వాహనంలో ఎక్కించుకున్నారు. ఏదైనా సమాచారం తెలుసుకోవాలంటే స్టేషన్‌కు రమ్మని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లిపోయారు. ఈక్రమంలోనే స్టేషన్‌కు చేరుకున్న వెంకటరెడ్డి భార్య మల్లేశ్వరి అక్కడ తన భర్త, ఆయన్ని తీసుకువచ్చిన వ్యక్తులు, వాహనం కనపడకపోవడంతో భయాందోళనలకు గురయ్యారు. తన భర్తను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారని స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై చేబ్రోలు పోలీసులు సీసీఎస్, సైబర్ క్రైమ్ విభాగాలకు సమాచారమిచ్చారు. ప్రసార మాధ్యమాల్లో ఇది చక్కర్లు కొట్టింది. దీంతో తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ఏన్కూరు పోలీసులు తామే వెంకటరెడ్డిని అదుపులోకి తీసుకున్నామని సాయంత్రానికి మల్లేశ్వరి, చేబ్రోలు పోలీసులకు తెలియజేశారు. దొంగ బంగారం కొనుగోలు కేసులో విచారించేందుకు అతడిని తీసుకువెళ్లినట్లు సమాచారం.

బ్రాయిలర్ ధరలు

(కిలో 1కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 127, రిటైల్ ధర - 154, చికెన్ విత్‌స్కిన్ - 239, చికెన్ స్కిన్‌లెస్ - 270.

కృష్ణాజిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -127 రిటైల్ ధర 154 చికెన్ విత్ స్కిన్ - 239 చికెన్ స్కిన్‌లెస్ - 270.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, 144, 155 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

'అలజడులు సృష్టించేందుకు జగన్ కుటిల యత్నాలు'

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు జగన్ కుటిల యత్నాలు చేస్తున్నారని తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'అయిదేళ్లు ముఖ్యమంత్రి పదవి వెలగబెట్టిన జగన్ కేవలం కుంభకోణాలు, దౌర్జన్యాలు, దోచుకోవడం, దాచుకోవడం తప్ప.. ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. ఒక్క ఉద్యోగం ఇవ్వని జగన్ రెడ్డికి... డీఎస్సీ పేరెత్తే అర్హత ఉందా. 16,437 టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది. జగన్‌కు ధైర్యం ఉంటే లోకేశ్‌తో బహిరంగ చర్చకు రావాలి'.. అని సవాల్ విసిరారు. తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మన్నవ వంశీకృష్ణ మాట్లాడుతూ జగన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతను దగా చేశారన్నారు. నాయకులు నాయుడు ఓంకార్, కొనకళ్ల సత్యం, కుంచకర్ల ధర్మతేజ, మన్నెం శ్రీనివాస్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణకు ఆగస్టు 7న బహిరంగ ప్రజావిచారణ

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: హిందూ కాలేజీ కూడలి నుంచి లాడ్జి కూడలి వరకు రహదారి 120 అడుగులు విస్తరించాల్సి ఉన్నందున భూసేకరణ ప్రభావిత పరిసర ప్రాంతాల ప్రజలతో ఆగస్టు 7వ తేదీన బహిరంగ ప్రజా విచారణ నిర్వహించనున్నట్లు భూసేకరణ అధికారి, గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విచారణ గుంటూరు పశ్చిమ తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని పెన్షనర్స్ భవన్‌లో ఉదయం 11 గంటలకు ఉంటుందని తెలిపారు. గుంటూరు పశ్చిమ మండలం, జీఎంసీ పరిధిలోని సర్వే నంబర్లు 118-బి, 601-బి, 985-సి, 607-బి, 607-డి, 609-బి, 415-సి, 833-సి, 418-సి, 441-బి, 451-బి, 464-బి, 474-సి, 474-ఇలో గల 632.27 చ.గ. భూమి ప్రజాప్రయోజర్థం రహదారి అభివృద్ధి ప్రణాళిక నంబరు 1/2024/జీఎన్‌టీ కింద హిందూ కాలేజీ నుంచి లాడ్జి కూడలి వరకు 120 అడుగులు విస్తరించనున్నట్లు తెలిపారు. జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు 2013, 30వ చట్టంగా చేసిన భూసేకరణ, పునరావాస, పునర్‌స్థాపనలో న్యాయమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలోని సెక్షన్ 11(1) నిబంధనలను అనుసరించి ప్రాథమిక ప్రకటన 2026 ఏప్రిల్ 25న ఇచ్చినట్లు తెలిపారు. చట్టంలోని నిబంధనల మేరకు సెక్షన్-15 కింద 60 రోజుల కాలవ్యవధిలో అభ్యంతరాల స్వీకరణకు గడువు ఇచ్చినట్లు పేర్కొన్నారు. సామాజిక ఆర్థిక సర్వే డ్రాఫ్ట్ పునరావాస, పునర్‌స్థాపన ప్రణాళిక నివేదిక ప్రజలకు తెలియజేసేందుకు ఈ బహిరంగ ప్రజా విచారణ చేపట్టినట్లు తెలిపారు. నివేదికపై అభ్యంతరాలు, సమాచారం ఉంటే వెంటనే సమర్పించాల్సి ఉంటుందని కె.శ్రీనివాసరావు తెలిపారు.

తెలుగు భాషా సంస్కృతికి దర్పణం మండలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: మండలి వెంకట కృష్ణారావు తెలుగు భాషా సంస్కృతిని పెంపొందిస్తూ తెలుగు జాతికి చేసిన సేవలను నేటికీ ప్రజలు గుర్తుంచుకుని ఆయనను స్మరించుకోవడం ఆనందదాయకమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గుంటూరు భారతీయ విద్యాభవన్‌లోని బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఆడిటోరియంలో జనచైతన్య వేదిక, జాషువా కల్చరల్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మండలి వెంకటకృష్ణారావు శత జయంతి గీతావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో దేవేంద్ర రచించిన గీతాన్ని ప్రజా గాయకుడు పీవీ రమణ రూపకల్పన చేసి ఆలపించారు. వెంకట కృష్ణారావు శత జయంతి గీతాన్ని బుద్ధప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావులు ఆవిష్కరించారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ మా తండ్రి వెంకటకృష్ణారావు మహాత్మాగాంధీ సిద్ధాంతాలను జీవితాంతం ఆచరించిన నిస్వార్థ రాజనీతిజ్ఞుడని కొనియాడారు. ప్రపంచంలో మొదటిసారిగా 1975 ఏప్రిల్ 12న హైదరాబాద్‌లో ప్రపంచ తెలుగు మహా సభలకు శ్రీకారం చుట్టి తెలుగువారందర్నీ ఐక్యపరిచారన్నారు. మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ కృష్ణా, గుంటూరు జిల్లాలను కలుపుతూ పులిగడ్డ-పెనుముడి వంతెన.. మండలి వెంకట కృష్ణారావు నిరంతర కృషితో సాధ్యమైందన్నారు. స్వాతంత్ర్య సమరయోధునిగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఐదు ఎకరాల భూమిని పేదలకు ఇచ్చిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అవనిగడ్డ ప్రాంతంలో 15 వందల ఎకరాల బంజరు భూమిని పేదలకు పంచారన్నారు. జనచైతన్య వేదిక అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి, భారతీయ విద్యాభవన్ సెక్రటరీ రామచంద్రరాజు, జాషువా కల్చరల్ సెంటర్ కన్వీనర్ ప్రజాగాయకులు రమణ, మానవత ప్రెసిడెంట్ పోలూరి వీరారెడ్డి, ప్రముఖ రచయిత భూసరపల్లి వెంకటేశ్వర్లు, సినీ రచయిత సంజయ్‌కిషోర్ తదితరులు వెంకటకృష్ణారావు చేసిన సేవలను కొనియాడారు.

విశాఖ నుంచి గుంటూరుకు గంజాయి.. నలుగురి అరెస్టు

నిందితుల వివరాలు తెలుపుతున్న డీఎస్పీ సీతారాం, సీఐ వీరయ్యచౌదరి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గంజాయి విక్రయిస్తున్న నలుగురిని కొత్తపేట పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను తూర్పు డీఎస్పీ సీతారాం తెలిపారు. కొత్తపేట కుగ్లర్ ఆసుపత్రి సమీపంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారంతో సీఐ వీరయ్యచౌదరి తమ సిబ్బంది కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, జానీబాషా, అనిల్‌కుమార్, పవన్‌కుమార్‌లతో వెళ్లి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాత గుంటూరుకు చెందిన జొన్నకూటి చంటి అతని స్నేహితులు దుర్గాప్రసాద్, మన్సూర్ వలి, ఒక మైనర్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. చంటి విశాఖపట్నం వెళ్లి గంజాయి తీసుకువచ్చి తన స్నేహితులతో కలిసి చిన్న పొట్లాలుగా చేసి అమ్మకాలు చేస్తూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నట్లు తేలడంతో వారిని అరెస్టు చేశామన్నారు. వారి నుంచి కిలో 270 గ్రాముల గంజాయి జప్తు చేసినట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు

జిల్లాపరిషత్తు: రాజధాని ప్రాంతంలోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దిన వేడుకలకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సి.ఎం.సాయికాంత్‌వర్మ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాలులో ఏర్పాట్లపై అధికారులతో బుధవారం సమీక్షించారు. వేడుకలకు రాష్ట్ర స్థాయి ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు హాజరవుతారని, లోటుపాట్లకు తావు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి, గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	35,143
అమ్మకాలు:	33,569
నిల్వలు:	8,936

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.లో)

334	14,000-18,200
నంబర్ 5	13,500-18,000
341	14,000-17,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,500-17,500
బాడిగ	15,000-18,000
దేవనూరు డీలక్స్	15,000-18,000
ఆర్మూర్	13,500-16,500

ఏసీ కామన్ వెరైటీ

334	18,000-27,500
నెంబర్5	18,000-25,000
341	17,500-25,500
సూపర్ 10	18,000-28,000

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	17,000-23,000
బాడిగ	18,000-29,000
దేవనూరు డీలక్స్	18,000-25,500
తాలు	8,000-13,800

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

CO- SAM (స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్) డి.నెం.9-35, కాపూర్ టవర్స్, కాశుయ్య తోపు, కామూరు, విజయవాడ, ఆం.ప్ర.-520007. ఫోన్ నెం. : 6362844637 ఈ-మెయిల్ : cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన/ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంచనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 17-08-2026 ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 17.08.2026, సాయంత్రం 4 గం॥ల లోపు బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : మెస్సర్స్ సాయి శ్రుతి ఫర్నిచర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్స్ ఎక్కుర్తి జ్యోతి & ఎక్కుర్తి శివయ్య (ఖాతా నెం.057010KU00000016)

మెస్సర్స్ సాయి శ్రుతి ఫర్నిచర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ ఎక్కుర్తి జ్యోతి & ఎక్కుర్తి శివయ్య, డోర్.నెం. 55-3-956, ఆర్‌టీసీ కాలనీ, గుంటూరు గ్రామం, గుంటూరు తూర్పు మండలం, గుంటూరు - 522001, మెస్సర్స్ సాయి శ్రుతి ఫర్నిచర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ ఎక్కుర్తి జ్యోతి & ఎక్కుర్తి శివయ్య, డి.నెం. 8-19-1-403-సి